**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్**

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**



**భార్గవ భాగస్వామ్య పథకం**

**Bhargava Matching Scheme**

**నేపధ్యం**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అభివృద్ధి పరచి బలోపేతం చేయటంలో ఈ సామాజిక వర్గం వారు పెద్ద ఎత్తున పాలుపంచుకునేలా చేయాలని యోచిస్తున్నది. ఈ దృష్ట్యా బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు, లేక బృందాలు, లేక సంఘాలు, సంస్థలు చేసే ప్రయత్నాలకు ప్రేరణనిచ్చి, చైతన్య పరచి, బలోపేతం చేయటానికి భార్గవ భాగస్వామ్య పథకాన్ని ABC ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద సమకూరే నిధులు ఆంధ్రకేసరి భవన్ (కమ్యూనిటీ హాలు), విశ్వనాధ ఆరామ క్షేత్రం, బ్రాహ్మణ వృద్ధాశ్రమాలు లేదా ABC విధివిధానాల పరిధి లోబడి విద్య, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామికత, ఆరోగ్య పరిరక్షణ, ఆహార – ఆశ్రయ కల్పన మొదలైన రంగాలలో లబ్దిదారుల అవసరాలను తీర్చడానికై బ్రాహ్మణుల కోసం మరేదైనా సామాజిక ఉపయుక్త కార్యకలాపాల నిమిత్తం శాశ్వత ఆస్తులను సమకూర్చడానికి వినియోగించబడుతాయి.

**ఆశయం**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో బ్రాహ్మణుల కోసం ఆంధ్రకేసరి భవన్ (కమ్యూనిటీ హాలు), విశ్వనాధ ఆరామ క్షేత్రం, వృద్ధాశ్రమాలు, నైపుణ్యాభావృద్ధిఇత్యాది సామాజిక ఉపయుక్త కార్యకలాపాలు చేపట్టడానికై శాశ్వత ఆస్తులను సృష్టించేందుకు విరాళాలు ఇవ్వదలిచే బ్రాహ్మణులను ప్రోత్సహించటం.

**పాలనాంశాలు**

- ప్రముఖులైన బ్రాహ్మణులు కొందరు కలిసి ఒక సంఘం / ట్రస్టుగా ఏర్పడుతారు.
- ఆస్తి నిర్మాణ విషయంలోనైతే
  - ప్రభుత్వం/దానకర్తద్వారా భూమిని సమీకరించటం
    - ప్రభుత్వ భూమి అయితే ABC తరఫున సంబంధిత డిప్యూటీ కమిషనర్ (దేవాదాయ/ధర్మాదాయ శాఖ) భూమిని తన ఆధీనంలోకి తీసుకుంటారు.
    - దానకర్త భూమి అయితే (అవసరమైన నిర్దిష్ట విశ్వసనీయ పత్రాధారాలు కూడా కలిగి వున్న పక్షంలో) సంఘం / ట్రస్టు దానిని తన ఆధీనంలోని తీసుకుంటుంది.
  - ఆంధ్రకేసరి భవన్ / విశ్వనాధ ఆరామక్షేత్రం/ బ్రాహ్మణ వృద్ధాశ్రమం నిర్మాణ వ్యయపు అంచనాలు రూపొందించటం
- మరేదైనా సామాజిక ఉపయుక్త కార్యకలాపమైతే :
  - సదరు ప్రాజెక్టును చేపట్టదలుస్తున్న సంస్థను గుర్తించి, వ్యయ అంచనాలు, ఫలితాలతో బాటు ప్రాజెక్టు నివేదికను రూపొందించటం.
  - ప్రతిపాదనలను ABC పరిశీలించి భాగస్వామ్య (మ్యాచింగ్) నిధిని మంజూరు చేస్తుంది.

- ఆస్తి నిర్మాణానికి సంబంధించిన అంశమైన పక్షంలో అది ప్రభుత్వ భూమి లోనిదైతే భవనం సిద్ధమైన వెంటనే భవన యాజమాన్యాన్ని ABCకి బదలాయించేందుకు సంఘం / ట్రస్టుతో ABC ఒక ఒప్పందం కుదుర్చుకుంటుంది. సంఘం / ట్రస్టులో అంతర్గత వివాదాలు లేనంత కాలం దాని నిర్వహణను సంఘం / ట్రస్టు చూసుకుంటుంది.
- సంఘం / ట్రస్టు పేరిట ప్రత్యేకంగా ఒక బ్యాంకు ఖాతా తెరచి అంచనా మొత్తంలో 50% నిధిని అందులో జమ చేయవలసి వుంటుంది.
- అదే బ్యాంకులో అసిస్టెంటు కమిషనర్ (దేవాదాయ–ధర్మాదాయ శాఖ) తో పాటు సదరు సంఘం / ట్రస్టు ప్రతినిధి కలసి సంయుక్తంగా మరో ఖాతా తెరిచిన మీదట మిగిలిన 50% నిధిని అదే సమయంలో ABC ఆ ఖాతాకు బదిలీ చేస్తుంది.
- అంచనా వేసిన వ్యయంలో సంఘం / ట్రస్టు వద్దనున్న 50% నిధిని పూర్తిగా ఖర్చు చేసిన తర్వాత మాత్రమే పైన చెప్పిన సంయుక్త ఖాతాను వాడటం ప్రారంభించాలి.
- భూమి ప్రభుత్వం అందజేసినదైతే, దాని యాజమాన్యం ABC ఆధీనంలో వుండి, నిర్వహణ సంఘం / ట్రస్టు చూసుకుంటుంది. భూమిని అందజేసినది సంఘం / ట్రస్టు అయితే, దాని యాజమాన్యం ఆ సంఘం / ట్రస్టు చేతిలోనేవుంటుంది.
- కార్పొరేషన్ వారి ప్రాధాన్యతల ననుసరించి ABC తో సంప్రదిస్తూ సంఘం / ట్రస్టు ఆస్తిని నిర్వహిస్తుంది.

**దరఖాస్తు ప్రక్రియ (ఆస్తి నిర్మాణానికి)**

- సంఘం / ట్రస్టు దరఖాస్తుని నిర్ణీత ఫార్మాట్ లో ఆన్ లైన్ లో (www.andhrabrahmin.ap.gov.in) పూరించి సమర్పించాలి. (ఏదైనా ఇబ్బంది వుంటే టోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు).
- ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdfలో) అప్ లోడ్ చేయాలి :
  - సంఘం / ట్రస్టు ప్రతినిధి పాస్ పోర్టు సైజు ఫొటో ( 50 kb లోపు jpeg ఫార్మాట్ లో).
  - సంఘం / ట్రస్టు రిజిస్ట్రేషన్ ధృవపత్రం.
  - నియమ నిబంధనలు (Bye-Laws), ట్రస్టు ఒప్పంద పత్రం.
  - భూమి అధికార పత్రం (Title deed), స్వాధీనతా ధృవపత్రం, భూమి ఫొటో.
  - ఆస్తి నిర్మాణానికి వ్యయ అంచనా ప్రకటనతో పాటు ప్రాజెక్టు నివేదిక.
  - 50%వ్యయనిధి జమ కలిగిన సంఘం / ట్రస్టు బ్యాంకు ఖాతా పుస్తకం.

దరఖాస్తు ప్రక్రియ (ఆస్తి నిర్మాణేతరమైన సామాజిక ఉపయుక్త కార్యకలాపానికి):

- సంఘం / ట్రస్టు దరఖాస్తును నిర్ణీత ఫార్మాట్ లో ఆన్ లైన్ లో (www.andhrabrahmin.ap.gov.in) పూరించి సమర్పించాలి. (ఏదైనా ఇబ్బంది వుంటే టోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు).
- ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdfలో) అప్ లోడ్ చేయాలి :
  - సంఘం / ట్రస్టు ప్రతినిధి పాస్ పోర్టు సైజు ఫొటో ( 50 kb లోపు jpeg ఫార్మాట్ లో).
  - సంఘం / ట్రస్టు రిజిస్ట్రేషన్ ధృవపత్రం.
  - నియమ నిబంధనలు (Bye-Laws), ట్రస్టు ఒప్పంద పత్రం.
  - ప్రాజెక్టు స్వభావం (సంక్షిప్త చిత్రణ)
  - ప్రాజెక్టును చేపట్ట దలుస్తున్నట్లు సంస్థ నుంచి లేఖ
  - వ్యయ అంచనా ప్రకటన, ప్రతిపాదిత ప్రాజెక్టు నుంచి ఆశిస్తున్న ఫలితాలతో పాటు ప్రాజెక్టు నివేదిక.
  - జమ చేసిన 50% వ్యయ నిధితో సంఘం / ట్రస్టు బ్యాంకు ఖాతా పాస్ పుస్తకం.